తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, సెప్టెంబర్ 13, 2025 | సంపుటి-1 సంచిక-272 పేజీలు- 13
The Largest Readers Local Digital Daily




# నానో యూరియాతో
# కొరతకు చెక్

- పంటల దిగుబడిలో 8శాతం అధికంగా వచ్చేచాన్స్
- నానోయూరియా వాడకంపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన
- అన్ని పంటలకు వాడొచ్చు అంటున్న వ్యవసాయ అధికారులు
- నానో యూరియాతో పర్యావరణానికి ప్రయోజనం
- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్


అరలీటరు నానో యూరియా, బస్తా యూరియాతో సమానం

రాష్ట్రంలో సాధారణ యూరియా కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు జిల్లలో రైతులకు అగ్రికల్చర్సైంటిస్టులు, ఆఫీసర్లు పలువురు అవగాహన కల్పిస్తున్నారు. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. డిమాండ్ మేరకు యూరియా అందుబాటులో లేని పరిస్థితుల్లో నానో యూరియా వినియోగమే కొరతకు పరిష్కారంగా కనిపిస్తుంది. లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుంది. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డీఏపీ గానీ వాడాలని, పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని, పత్తి, కంది వంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడి, తర్వాత నానో యూరియా స్ప్రే చేయాలని ఇఫ్కో కంపెనీ పేర్కొంటుంది.

సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

వివరాలు 3లో





## శాశ్వత ప్రణాళికలతో
# పనులు చేపట్టాలి

- ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యం
- తాత్కాలిక, శాశ్వత పనుల అంచనాలకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలి
- మెదక్ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి
- ఐలవ్ మెదక్ అనే విధంగా తీర్చిదిద్దాలి
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

9





## ఆటో డ్రైవర్ల
# బ్రతుకులు అయోమయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- గుమ్మడిదలలో బీఆర్ఎస్ ఆటో యూనియన్ జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ

4

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా యంత్రాంగం ప్రజల రక్షణలో అందుబాటులో ఉంది
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2





# టూబీహెచ్‌కే గృహాలను మోడల్ గా తీర్చిదిద్దుతాం

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- కొల్లూరు టూబీహెచ్‌కే కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి
- యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు
- కోహిర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ భవనంలో త్వరలో కోర్సులు : కలెక్టర్ పి. ప్రావిణ్య

5

# పేరుకే కలంకం

- ప్రియుడి మాయలో పడి కన్న కూతురినే చంపిన కసాయి తల్లి
- మిస్సింగ్ కేసు పోలీసు విచారణలో బయటపడ్డ నిజాలు

4

# ఇంకెన్నాళ్లు యూరియా కష్టాలు

- యూరియా కోసం కొట్లుకున్న మహిళలు
- పోలీస్ బందోబస్తులోనే పంపిణీ
- సరిపడా యూరియా దొరకక వెనుతిరిగిన రైతులు
- పంట దిగుబడి తగ్గిపోతుందన్న భయంతో ఆందోళన

2

# అక్రమ నిర్మాణాల కూల్చివేత



**అమీన్ పూర్ సెప్టెంబర్ 12 (సిరిన్యూస్) :** అమీన్పూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామ పరిధిలోని 457/2 సర్వే నంబర్లు 16 ఎకరాల 7 గంటల ప్రభుత్వ భూదాన్ ఉంది, గత కొన్ని రోజులుగా ఇక్కడ కొంతమంది దళారులు అమాయక ప్రజలను మోసం చేస్తూ 120 గజాల చొప్పున ప్లాట్లను చేస్తూ క్రయవిక్రయాలు చేస్తున్నారు, ఈ సర్వే నంబర్ ఇటు సుల్తాన్పూర్ కు అట అమీన్పూర్ కు దూరంగ నిర్మానూష్య ప్రాంతంగ ఉండడం అధికారులు దృష్టి సారించకపోవడంతో అదే అదనుగ చేసుకొని దళారులు సామాన్య మధ్యతరగతి వారి అవసరాలను ఆసరాగా చేసుకొని ఒక్కో ప్లాట్ను 25 నుండి 30 లక్షలకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు, అతి నిర్మాణాలపై ఫిర్యాదు రాగా ఈరోజు రెవెన్యూ సిబ్బంది వెళ్లి మూడు



నిర్మాణాలను కూల్చివేశారు, ఇకముందు ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కూల్చివేతలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు అవుతాయని తహసిల్దార్ వెంకటేశం హెచ్చరించారు, సుమారు 50 వరకు నిర్మాణాలు ఉండగ మూడు మాత్రమే కూల్చివేశారు ఉన్న నిర్మాణాలకు ఇంటి నెంబర్లు, కరెంటు మీటర్లు సైతం ఉన్నాయి. అట్టి నెంబర్ల పైన మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని స్థానిక ప్రజలు వేచి చూస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీమాన్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా యంత్రాంగం ప్రజల రక్షణలో అందుబాటులో ఉంది
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ సెప్టెంబర్12 (సిరిన్యూస్) :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శుక్రవారం మెదక్ మున్సిపాలిటీలోని గోల్కొండ వీధి మరియు గాంధీ నగర్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లలోకి నీరు చేరిన ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో లోతట్టు ప్రాంతాలు అధిక వర్షాలు నేపథ్యంలో భారీ వరద నీరు వచ్చి చేరుతుందని పరిష్కార మార్గాలు అన్వేషించి తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారిస్తున్నామన్నారు.మురికి కాలువలు చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.భారీ వర్షాలు నేపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని కోరారు.మన జిల్లాలో కొన్ని చోట్ల భారీగా వర్షపాతం నమోదైందని ప్రజలు జాగ్రత్త పడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్‌లో నల్ల మార్కెట్

- హత్నూర మండల రైతులకు మోసాలు

**హత్నూర, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** యూరియా ఫర్టిలైజర్ కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నారు. హత్నూర మండలం దౌల్తాబాద్-కాసాల గ్రామంలో ఉన్న ఇక్కడి ఫర్టిలైజర్ షాపుల యజమానులు యూరియా స్టాక్‌ను మిగిల్చుకొని, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ధరలకు రైతులకు విక్రయిస్తూ నల్ల మార్కెట్ వ్యాపారాన్ని నడుపుతున్నారు. రైతులు ప్రధానంగా సేంద్రియపరమైన వ్యవసాయానికి ఆధారంగా ఉండి సాగు చేస్తుండగా, సరైన ధరలలో యూరియా లభించకపోవడం వల్ల తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. కొన్ని షాపులు రాత్రి సమయంలో కూడయిన యూరియా ఫర్టిలైజర్‌ను నిగూఢంగా అమ్ముతూ, అర్హులైన రైతులను మోసం చేయడం వల్ల ఆర్థిక భారాన్ని పెంచుతున్నాయి. ఈసమస్యను వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా విని విన్నట్టు, చూసి చూడనట్టు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటించకుండా నల్ల మార్కెట్‌లో యూరియా విక్రయించడం వల్ల రైతుల పంటలపై తీవ్ర ప్రభావం పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు , ఫర్టిలైజర్ సరఫరా నియంత్రణ సంస్థకు వెంటనే చర్యలు తీసుకొని యూరియా సరఫరాలో పారదర్శకత కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# ఇంకెన్నాళ్లు యూరియా కష్టాలు

- యూరియా కోసం కొట్టుకున్న మహిళలు
- పోలీస్ బందోబస్తూ లోనే యూరియా పంపిణీ
- రెండు నెలలు గడుస్తున్న కూడా ఇంకా రైతులకు తప్పని కష్టాలు
- సరిపడా యూరియా దొరకక వెనుతిరిగిన రైతులు
- పంట దిగుబడి తగ్గిపోతుం దన్న భయంతో ఆందోళన



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్):** రైతులు వానకాల పంటలు వేసి దాదాపు రెండు నెలలు దాటినా కూడా రైతులకు ఇప్పటికీ కూడా పంటకు సరిపడా యూరియా దొరకక నానా ఇబ్బందులకు గురవుతున్నారు అసలు ఈ వర్షాకాల పంటకి యూరియా దొరుకుతుందా లేదా అనే ఆలోచనలో పడ్డారు సరియైన సమయానికి యూరియా చల్లకపోతే పంట నాణ్యత లేక దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందో లేదో అనే భయాందోళనకి గురవుతున్నారు అప్పులు తీసుకొచ్చి పంట సాగుకు పెడితే దిగుబడి రాక ఎక్కడ అప్పుల పాలు అవుతామో కనీసం పెట్టిన పెట్టుబడి అయిన వస్తుందో రాదో అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుందని పంటలు వేసి నెలలు గడుస్తున్నా పంటకి సరిపడ యూరియా అందించడంలో విఫలమైందని విమర్శించారు. మండలంలో శంకరంపేట పట్టణ సొసైటీ, జంగరాయి సొసైటీ అలాగే చందంపేట సొసైటీ సెంటర్లలో యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు ఉదయం నుండే లైన్లలో నిలబడి టోకెన్లు తీసుకోగా రైతులందరికీ యూరియా దొరకక ఆవేదనతో తిరిగి ఇంటి ముఖం పట్టారు. శంకరంపేట సొసైటీ వద్ద మహిళలు యూరియా కోసం కొట్టుకున్నారు. యూరియా సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తుల నడుమ యూరియా విక్రయం చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించలేక పంటలు దిగుబడి తగ్గితే మాత్రం దానికి బాధ్యత వహించాల్సింది కేవలం ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. అలాగే గత నెలలో కురిసిన అకాల భారీ వర్షాలకు తీవ్రపంట నష్టం వాటిల్లిందని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల యూరియా కొరత ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.






# నానో యూరియాతో కొరతకు చెక్

- పంటల దిగుబడిలో 8శాతం అధికంగా వచ్చేచాన్స్
- నానోయూరియా వాడకంపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన
- అన్ని పంటలకు వాడొచ్చు అంటున్న వ్యవసాయ అధికారులు
- నానో యూరియాతో పర్యావరణానికి ప్రయోజనం
- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో సాధారణ యూరియా కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు జిల్లలో రైతులకు అగ్రికల్చర్సెంటిస్టులు, ఆఫీసర్లు పలువురు అవగాహన కల్పిస్తున్నారు. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. డిమాండ్ మేరకు యూరియా



అందుబాటులో లేని పరిస్థితుల్లో నానో యూరియా వినియోగమే కొరతకు పరిష్కారంగా కనిపిస్తుంది. లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుంది. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డీఏపీ గానీ వాడాలని, పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని , పత్తి, కంది వంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడి, తర్వాత నానో యూరియా స్ప్రే చేయాలని ఇఫ్కో కంపెనీ పేర్కొంటుంది. ఇఫ్కో కంపెనీకి చెందిన నానో యూరియా మార్కెట్‌లో, ఆన్లైన్లోనూ అందుబాటులో ఉంది. యూరియా బస్తా రేటు రూ.270 కాగా, అర లీటర్ నానో యూరియా రూ.225కు లభిస్తుంది, ఎకరం పంటకు సరిపోతుంది. సాధారణ యూరియాతో పోలిస్తే 8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చినట్టు తేలింది. తెలంగాణ జయశంకర్ అగ్రికల్చర్వర్సిటీ, ఐకార్ రీసెర్చ్ చేశారు . దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా నానో యూరియాను 1985లో ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్‌లో చేర్చింది. ఇక నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25-నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతు

## అరలీటరు నానో యూరియా, బస్తా యూరియాతో సమానం

న్నారు. అయితే నానో యూరియాపై రైతుల్లో అవగాహన లేకపోవడంతో యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ, ఇఫ్కో కంపెనీ సంయుక్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి డ్రోన్ల ద్వారా ఎలా స్ప్రే చేయాలో ప్రాక్టికల్‌గా చూపిస్తున్నారు. ఆయా కార్యక్రమాల ఫలితంగా రైతులు క్రమంగా నానో యూరియా వైపు మొగ్గు చూపుతున్నారు.

కాలుష్యాన్ని తగ్గించి దిగుబడిని పెంచుతుంది. 45 కిలోల యూరియా బస్తాకు 500 ఎంఎల్ నానో యూరియా సమానం. రేటు కూడా దాదాపు సమానమే. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా 8 శాతం వరకు దిగుబడి పెంచుతుందని అధ్యయనాలు చెప్తున్నాయి. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు పేర్కొంటున్నారు. వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుంది.

## నానో యూరియాతో పర్యావరణానికి ప్రయోజనం జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్



నానో యూరియాలైతు మిత్రుడు, పర్యావరణ సంరక్షకుడు అని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ, ఇఫ్కో ఆధ్వర్యంలో జిల్లాలోని పలు కేంద్రాలలో రైతులతో నానో యూరియా వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న నానో యూరియా రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో నానో యూరియా తయారు చేసి రైతులకు అందుబాటులో ఉంచుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి, రైతులు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. నానో యూరియా ప్రస్తుతం రైతుల జీవితాలను మార్చే సాంకేతిక ఆవిష్కరణగా నిలుస్తోంది అన్నారు. నానో టెక్నాలజీ ఆధారంగా తయారైన ఈ ఎరువు వాడకం వల్ల పంట దిగుబడులు పెరుగుతాయి, భూమి సారవంతం అవుతుందన్నారు. రైతుల ఖర్చులు తగ్గుతాయి అన్నారు. నానో యూరియా అనేది యూరియాను నానో టెక్నాలజీ ద్వారా ద్రవరూపంలో తయారు చేసిన ఎరువు. సాధారణ యూరియా, నానో స్థాయిలో (20-50 నానోమీటర్ల పరిమాణం) మార్చి, స్ప్రే రూపంలో వాడేలా వారు అభివృద్ధి చేసినట్లు తెలిపారు.






# స్వచ్ఛమైన మంజీరా నీటికి ప్రతిపాదనలు సిద్ధంచేయాలి

## టి ఐ సి సి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** సంగారెడ్డి ప్రజలకు శుభ్రత, నాణ్యత తో కూడిన సరిపడా మంజీరా నీళ్ళు అదనంగా సరఫరా చేసేందుకు 200 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయండని మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులకు టి ఐ సి సి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సూచించారు. అదనంగా కొత్త ఫిల్టర్ బెడ్, కొత్త ఇంటెక్ వెల్ నిర్మాణం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పండుగలప్పుడు ఉదయం, సాయంత్రం అదనంగా రెండు గంటల పాటు మంజీరా నీళ్ళు ఇవ్వాలని, సంగారెడ్డి మున్సిపాలిటీలో ఇప్పుడున్న ఫిల్టర్ బెడ్ కు అదనంగా మరో ఫిల్టర్ బెడ్, ఇంటెక్ వెల్ నిర్మించాలనీ ప్రతిపాదించారు. అవసరమైన చోట కొత్త డిస్ట్రిబ్యూషన్ లైన్స్, ట్యాంక్ ల నిర్మాణం చేపట్టాలని, ఇరిగేషన్ అలకేశన్ అవసరం ఉందని అధికారుల సూచించారు. సంగారెడ్డి పట్టణ శివారు గ్రామాలైన కల్పగురు, కులబ్ గురు, తాల్లపల్లి, గంజి గూడెం, ఇరుగు పల్లి, కోత్లపూర్, ఫసల్ వాది తదితర గ్రామాల వరకు త్రాగు నీటి సరఫరా ఉండేలా డిజైన్ చేయాలన్నారు. రానున్న యాభై ఏళ్ల వరకు సంగారెడ్డి మున్సిపాలిటీ కి ఎలాంటి తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని, ఇరిగేషన్, ఆర్ డబ్లు ఎస్ అధికారులతో కలిసి మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు నిరనయించారు. ఉమ్మడి రాష్ట్రం లో సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రత్యేకంగా మంజీరా వాటర్ స్కీమ్ తెచ్చానని, రాష్ట్ర విభజన తర్వాత మంజీరా వాటర్ స్కీమ్ ను నాశనం చేశారన్నారు. మంజీరా వాటర్ స్కీమ్ స్థానంలో మిషన్ భగీరథ ను తెచ్చి వాటర్ సరఫరా కు ఇబ్బందులు తెచ్చారన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంజీరా స్కీమ్ ఇచ్చిన మాదిరిగా నీటి సరఫరా ఉండాలంటే ఏం చేయాలో చెప్పండి అంటూ అధికారులను అడిగి జగ్గారెడ్డి తెలుసుకున్నారు. ఇప్పుడున్న రెండు మోటార్ల స్థానంలో మరో రెండు కొత్త మోటార్లు కావాలనీ కోరిన అధికారులు కోరారు. పండుగల రోజు ఉదయం, సాయంత్రం రెండు గంటలు మంజీరా నీరు రావాలని అధికారులను జగ్గారెడ్డి ఆదేశించారు. మిషన్ భగీరథ పై ఆధారపడకుండా జగ్గారెడ్డి మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. కొంత మేర మిషన్ భగీరథ పై ఆధారపడాల్సి వస్తుందని అధికారులు తెలియజేసారు. ఉమ్మడి రాష్ట్రంలో మిషన్ భగీరథ కు సంబంధం లేకుండా మంజీరా నీరు ఇచ్చినప్పుడు ఇప్పుడు ఎందుకు సాధ్యం కాదు అని అధికారులను జగ్గారెడ్డి ప్రశ్నించారు. కారణం ఏంటి? మంజీరా వాటర్ స్కీమ్ లో ఎందుకు అప్పుడు మార్పులు చేయాల్సి వచ్చిందని అధికారులను అడిగి జగ్గారెడ్డి ఆరా తీసారు. మిషన్ భగీరథ తో సంబంధం లేకుండా డైరెక్ట్ గా పాత మంజీరా వాటర్ స్కీమ్ మాదిరిగా నేరుగా సంగారెడ్డి మున్సిపాలిటీ కి మంజీరా నీళ్ళు సరఫరా చేయాలని, ఇది నా టార్గెట్ అని అధికారులకు జగ్గారెడ్డి తెలియజేసారు. రాజం పేట ఫిల్టర్ బెడ్, ఇంటెక్వెల్ పునరుద్దరణ కు ప్రతిపాదనలు సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. ఫిల్టర్ మీడియా ను రీప్లేస్ చేసే అవసరం ఉందని అధికారులు జగ్గారెడ్డి తెలియజేసారు.



# ఆటో డ్రైవర్ల బ్రతుకులు అయోమయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- గుమ్మడిదలలో బీఆర్ఎస్ ఆటో యూనియన్ జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ

**గుమ్మడిదల, సెప్టెంబర్ 12 ( సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అనుబంధ సంస్థ బిఆర్టియు మల్లికార్జున ఆటో అసోసియేషన్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గుమ్మడిదల గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో పాటు ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు జీతం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, నేటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కూలీ లు, కార్మికులు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. డ్రైవర్లు సంఘటితంగా ముందడుగు వేస్తేనే ప్రభుత్వాలు పట్టించుకుంటాయని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ఆటో డ్రైవర్లందరికీ బీమా సౌకర్యం కల్పించేందుకు బీఆర్ఎస్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, నాయకులు దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, రుక్మారెడ్డి, ఆంజనేయులు, గోపాల్, మురళి, ప్రకాష్, గణేష్, చక్రపాణి, రమేష్, ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు శివ కుమార్, ప్రధాన కార్యదర్శి వీర, అశ్వక్ ఖాన్, వెంకటేష్, శ్రీకాంత్ లక్ష్మీపతి, శివ, రమేష్, దయానంద్, స్థానిక నాయకులు, ఆటో యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



# పేరుకే కలంకం

- ప్రియుడి మాయలో పడి కన్న కూతురినే చంపిన కసాయి తల్లి
- మిస్సింగ్ కేసు పోలీసు విచారణలో బయటపడ్డ నిజాలు

**శివంపేట్ సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** ప్రియుడితో కలిసి కన్న కూతురి నే చంపిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శభాష్ పల్లి గ్రామానికి చెందిన మమత కు ఏడు సంవత్సరాల క్రితం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల్ దొడ్లపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ తో వివాహం జరిగింది. మమతకు ఒక బాబు ఒక పాప ఉన్నారు. పాపా తనుశ్రీ 2 సంవత్సరాలు, అయితే తల్లి గారి గ్రామమైన శభాష్ పల్లికి మమత వస్తుండేది. ఈ క్రమంలోనే శభాష్ పల్లి చెందిన ఫయాజ్ తో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధం కు దారి తీసింది. గత సంవత్సరం నుంచి వీరు ఇద్దరు అక్రమ సంబంధం ఏర్పరుచుకొని సంవత్సరంలో రెండు సార్లు వేరే ప్రాంతం కు వెళ్ళిపోయారు. గత నాలుగు నెలల క్రితం మమత కుటుంబ సభ్యులు మిస్సింగ్ పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసును చేదించే ప్రయత్నం చేస్తుండడంతో వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నరసరావుపేట వద్ద దొరికారు. పోలీసులు విచారించి మమత కూతురు తనుశ్రీ గురించి అడగగా తామే చంపి శభాష్ పల్లి గ్రామ శివారులోని కొత్త కుంట వద్ద పాతి పెట్టమని చెప్పడంతో శుక్రవారం పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ఘటన స్థలానికి వెళ్లి పాతిపెట్టిన శవాన్ని వెలికి తీసి పంచనామా చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# టూబీహెచ్‌కే గృహాలను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- **అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
- **సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**
- **కొల్లూరు టూబీహెచ్‌కే కాలనీలో మౌలిక వసతులపై కలెక్టర్ సమీక్ష**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్):** కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో తెల్లాపూర్ మునిసిపల్ పరిధి లోని కొల్లూరు 2బిహెచ్కే కాలనీల్లో మౌలిక వసతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ కొల్లూరు 2 బీహెచ్కే గృహాలను మోడల్ కాలనీగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి కుటుంబం నిరంతరంగా అన్ని సదుపాయాలు పొందేలా ప్రతి సంబంధిత ప్రతి శాఖ కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. కాలనీలో బస్తీ దవాఖానా లో రాత్రివేళల్లో కూడా అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉండేలా డాక్టర్లు, సిబ్బంది విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ కి సూచించారు. విద్యార్థుల అవసరాన్ని బట్టి ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించే అవకాశం పరిశీలించాలని కలెక్టర్ డీఈవో కి ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు తో పాటు , మహిళలు, చిన్నారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బి డబ్ల్యు ఓ ని ఆదేశించారు. ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే, కాలనీల భద్రత దృష్ట్యా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గృహానికి విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని , విద్యుత్ బిల్లుల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులును ఆదేశించారు. అధికారులు త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరిగేలా చూసి, నీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని కలెక్టర్ సూచించారు. రేషన్ బియ్యం సరఫరా సవ్యంగా జరిగేలా చూడాలని గ్యాస్ ఏజెన్సీలు ప్రతి కుటుంబానికి గ్యాస్ సరఫరాను సవ్యంగా అందించాలని డీఎస్ఓ కు సూచించారు. కాలనీల్లో బ్యాంకు శాఖలు, పోస్టాఫీసు సేవలు ఏర్పాటు చేయాలని ఎల్ డి ఎం పోస్టల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నెట్‌వర్క్ సమస్యలు లేకుండా బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్ మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేందుకు రైతు బజారు ఏర్పాటు చేయాలని, కాలనీ అభివృద్ధిలో మున్సిపల్ అధికారులు చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి చలపతి రావు , జిల్లా వైద్య ఆరోగ్య అధికాణి నాగానిర్మల ,జిల్లా సంక్షేమ అధికాణి లలితా కుమారి టి ఎస్ ఆర్ టి సి అధికారులు, జిల్లా సహకార అధికారి, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ సి పురం తహసీల్దార్, జిల్లా పౌరసరఫరాలశాఖ , లీడ్ బ్యాంక్ మేనేజర్, పోస్టల్ శాఖ అధికారులు, జిల్లా విద్యా అధికారి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## కూలిన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** మునిపల్లి మండలం, లింగంపల్లి లోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ గురుకుల పాఠశాల, కళాశాలలో పాత డార్మిటరీ బ్లాక్ కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ కలిసి శుక్రవారం పాఠశాలను సందర్శించారు. కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యల వివరాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం చేపట్టిన సహాయక కార్యక్రమాలపై సమీక్ష జరిపి, శిథిలాలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు .గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవనం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత కోసం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్, గురుకుల పాఠశాల ప్రిన్ పాల్ లకు ఆదేశించారు. విద్యార్థుల తాత్కాలిక వసతికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అందుబాటులో ఉన్న తరగతి గదులు, హాస్టల్ గదుల్లో వసతి ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్సి కార్పొరేషన్ రామాచారి, జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, గురుకుల పాఠశాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు

- **కోహిర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ భవనంలో త్వరలో కోర్సులు**
- **కలెక్టర్ పి. ప్రావిణ్య**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్)** :సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎన్ఐటిహెచ్ఏఎం డైరెక్టర్ వెంకటరమణ లు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కోహిర్ భవనాన్ని సందర్శించారు. గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తక్షణమే వారం రోజుల్లో శుభ్రపరచి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీరు, విద్యుత్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి భవనాన్ని విద్యా, శిక్షణా కేంద్రంగా మార్చాలని సూచించారు. భవనాన్ని వినియోగంలోకి తెచ్చి, స్కిల్ డెవలప్మెంట్ లో, హాస్పిటల్ మేనేజ్మెంట్, హోటల్ మేనేజ్మెంట్, ప్రోగ్రాంలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పూర్తి కాలం కోర్సులు కాకుండా, సర్టిఫికేషన్, షార్ట్‌టర్మ్ కోర్సులు ప్రారంభించడం ద్వారా యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. ఈ భవనంలో హోటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులు ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు, బేకరీ ఐటమ్ తయారీ శిక్షణ అందే విధంగా ప్రోగ్రాంలు ప్రారంభించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భనలో ఎన్ఐటిహెచ్ఏఎం డైరెక్టర్ వెంకటరమణ, ఈడి ఎస్సి కార్పోరేషన్ రామాచారి, జిల్లా ఉపాదికలనాధికారి అనిల్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ తుల్జా నాయక్ జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.






# ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

- సమాజ నిర్మాణంలో గురువు పాత్ర గొప్పది
- మంచి విద్యనిస్తే పిల్లల గుండెల్లో నిలిచిపోతారు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సీ.దామోదర రాజనర్సింహా
- 126 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

**ఆందోల్ సెప్టెంబర్ 12 (సిరిన్యూస్) :** సమాజం నిర్మాణంలో గురువు భాద్యత చాలా గొప్పదని, తల్లిదండ్రుల ఇద్దరి గుణములను కలిగిన వ్యక్తియే గురువు అన్న విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం అందోలు మండలం అల్మాయిపేట లక్ష్మిదేవి గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షుడు ఎ. మాణయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు హెల్ కార్డు ప్రస్తావన తీసుకురాగా మంత్రి స్పందించారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి హెల్త్ కార్డు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అందోలు నియోజకవర్గంలో ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్టంలో తెలంగాణ రాష్టం ఏర్పడిన తర్వాత అద్బుతాలు జరుగుతాయని భావించాం కానీ జరగలేదని, తాను ఈ మాట రాజకీయంగా మాట్లాడ డంలేదని, తెలంగాణ రాష్టం అన్ని విధాలుగా అభివృద్ది చెందాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ప్రజాప్రభుత్వం సిద్దం చేస్తుందన్నారు. మంచి చెడులను నేర్పుతూ సమాజ నిర్మాతలను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. ఏదైన వృత్తిలో ఫ్యాషన్ ఉండాలని ఫ్యాషన్ ఉంటేనే కమిట్‌మెంట్ వస్తుందన్నారు. గురువు ఉన్న ప్రదేశంలో అక్కడి సమాజ ప్రవర్తన తెలుస్తుం దన్నారు. ఆసుపత్రికి వెళితే ప్రజలకు ఆర్ధిక భారం కల గకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. విద్య, వైద్యం, నైపుణ్యం వంటివి అందించడం ద్వారా ఈ పోటి ప్రపంచంలో బ్రతుకగలుగుతారనే నమ్మకం కలిగిం చాలన్నారు. విద్య, వైద్యం రెండు శాఖలు ముఖ్యమైన వన్నారు.గతంలో 8 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా పనిచేయడం నా అదృష్టంగా బావిస్తున్నా నన్నారు. నాకు ఇష్టమైన శాఖ విద్యాశాఖయన్నారు. రూ.450 కోట్లతో 165 ఎకరాల విస్తీర్ణంలో జెన్‌టీయూ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. నాకు నష్టం జరిగినా విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. 10 ఏళ్ల తర్వాత తాను నెలకొల్పిన విద్య సంస్థల విలువలు బయటకు వస్తాయన్నారు. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలు, మండలానికొక మోడల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఏర్పాటు చేశామన్నారు. సమాజానికి బాలికల చదువు చాలా ముఖ్యమని, అమ్మాయిలు చదివితేనే ఓ చెల్లిగా, భార్యగా , తల్లిగా కుటుంబానికి సంపూర్ణ భరోసా ఉంటుందన్నారు. నియోజక వర్గంలో రూ.15 కోట్లతో బాలికల విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. 3,4 నెలల్లో విద్యా సంస్థల రూపు రేఖలు మారిపోతాయన్నారు. ఉమ్మడి రాష్టంలో రాజనర్సింహా అంటే అందోల్ నుండి గుర్తింపు వచ్చిందని, అందుకే ఈ ప్రాంతానికి రుణపడి ఉంటానని అన్నారు. ఏ నాయకుడికైనా ఓటేస్తే రాబోయే 5ఏళ్లలో నాకుటుంబానికి , గ్రామానికి, సమాజానికి ప్రాంతానికి అభివృద్ధి ముడిపడి ఉందని గ్రహించి ఓటెయ్యాలన్నారు. ఓటు విలువ తెలిసిననాడే ప్రజా స్వామ్యం పటిష్టంగా ఉంటుందన్నారు.దారి చూపెట్టడం కాదు..దారి నిర్మంచేవాడే నాయకుడు మనిషి సంఘజీవి అని అరిస్టాటిల్ చెప్పిన విషయాన్ని గుర్తు చేసారు. తెలంగాణ వచ్చిన తర్వాత అద్బుతాలు జరుగుతాయ నుకున్నామని జరుగలేదన్నారు. అంగన్‌వాడీ విద్య తర్వాత విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులుగా నాణ్యమైన విద్యను అందించి డ్రాపౌట్స్ తగ్గించా లన్నారు. అందుకు ప్రభుత్వం కృషి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీ నిర్వహించామని, కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు.

# హరీష్ రావుపై కేసులు పెడితే ఊరుకోము

- హరీష్ రావును కలిసిన అందోల్ బీఆర్ఎస్ నాయకులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కి తగిన గుణపాఠం చెప్తాం
- దమ్ముంటే 6గ్యారంటీలు అమలు చెయ్యి
- రాష్ట్రం లోని యూరియా కొరత లేకుండ చెయ్యి
- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





**ఆందోల్, సెప్టెంబర్ 12 (సిరిన్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావుకు తనని మాసంలో కలిశారు. తెలంగాణ రాష్ట్రాన్ని షష్యశ్యామలం చేసే అద్భుతమైన కాలేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజల రైతుల జీవితాలను మార్చే ప్రాజెక్టుకు అవినీతి మరకలు అంటడంపై మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపులతో కాలేశ్వరం అవినీతి అంటూ కేసిఆర్ హరీష్ రావు పై కేసులు పేరుతో మీదించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఆందోల్ బిఆర్ఎస్ నాయకులు మంత్రి హరీష్ రావు వెంట మేమందరం ఉంటామని అధైర్య పడవద్దని హరీష్ రావుకు బిఆర్ఎస్ కార్యకర్తలు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సేవ చేయడం మానేసి రాజకీయ కక్ష సాధింపు చేస్తున్నాడని ప్రభుత్వ తీరు మార్చుకోవాలని ఆయన మండిపడ్డాడు. ప్రజల సంక్షేమం, రైతులకు సకాలంలో ఎరువులు, వృద్దులకు పెన్షన్, యువతకు ఉద్యోగ కల్పన వంటివి గాలికి వదిలేసి, డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాపైన ఎన్ని కేసులు పెట్టిన తెలంగాణ ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామని హరీష్ రావు అన్నారు. రానున్న స్థానిక సంస్థలలో ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి సర్కారుకు తగినం గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, చాపల వెంకటేశం,మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రొయ్యల సత్యం, పుర్ర సంతోష్, శేఖర్, మాజీ ఎంపీపీ బాలయ్య, సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకరయ్య, శివ, బబ్లు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

- ఇందిరమ్మ ఇళ్ల పథకంకు కాల్ సెంటర్ ఏర్పాటు
- శిథిలావస్థకు చేరుకున్న వసతిగృహాల పరిశీలన
- విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, వసతి
- వంట గ్యాస్ వినియోగంపై మహిళలకు అవగాహన అవసరం
- వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి, సెప్టెంబర్ 12 ( సిరిన్యూస్) :** మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంటశాలను, సామాగ్రిని భోజనాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ..... ప్రభుత్వ ఆదేశాల మేరకు భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లాలోని అన్ని వసతి గృహాలను సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వసతి గృహాలలో శిథిలవస్థలో ఉన్న భవనాలను కూల్చే విధంగా మరమ్మత్తులకు ఉన్నవాటికి టాయిలెట్స్ కి మరమ్మత్తులు చేసే విధంగా అదనపు భవనాల అవసరమైతే ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. పురాతన భవనలు చదువుతున్న విద్యార్థులను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని అన్నారు. మండల ప్రత్యేక అధికారుల ద్వారా అన్ని సంక్షేమ పాఠశాలను ఆకస్మిక సందర్శనలు నిర్వహించి పాఠశాల సమర్థ నిర్వహణకు ఉపాధ్యాయుల సమన్వయంతో తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు వర్షాకాలం నేపథ్యంలో వేడివేడి భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. కాలం చెల్లిన వస్తువులను ఎట్టి పరిస్థితులలో ఉపయోగించే రాదని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పన నాణ్యమైన విద్యే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.

**గ్యాస్ సిలిండర్ పేలి ధంసమైన ఇంటి బాధితులను కలిసిన కలెక్టర్**

మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసమైన ఆకుల శ్రీనివాస్ కుటుంబాన్ని కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ డీకేజీ ప్రమాదాన్ని అడిగి తెలుసుకున్నారు .మహిళలు వంట చేసేటప్పుడు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు క్రమం తప్పకుండా రెగ్యులేటర్ గ్యాస్ పైప్ మార్చాలన్నారు . గ్యాస్ బండ తీసుకునే టప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు ప్రమాదాలు జరగకుండా గ్యాస్ ఉపయోగంపై మహిళలకు అవగాహన అవసరం అన్నారు. ముట్రాజ్ పల్లి గ్రామంలో పరిసరాల పరిశీలన ముట్రాజ్ పల్లి గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ పరిసరాలు పరిశీలించారు. వానాకాలం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ శాఖ ద్వారా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టి దోమలు లార్వాలను నిర్మూలించి ప్రజలకు విష జ్వరాల సోకకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

కలెక్టర్ సుడిగాలి పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఇల్లు నిర్మాణంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారులకు వచ్చే అపోహలకు అనుమానాలకు సమాధానంగా ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ అన్నారు ఒకటి ఎనిమిది సున్నా సున్నా 1800 599 59 91 టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 7 నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుందన్నారు. లబ్ధిదారులు సామాన్య ప్రజల నుంచి ఫిర్యాదులు సమస్యలు సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యేలా చూస్తారు అన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్సైట్లో వారి ఇంటి నిర్మాణాలకు సంబంధించి ఫోటోలను అప్లోడ్ చేసుకునే అవకాశాన్ని వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ కూడా తెలుసుకుని విధంగా ప్రోగ్రాం రూపొందించబడిందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటికలను నెరవేర్చుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా మొదల నుంచి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకొని ఇందిరమ్మ పథకాన్ని పూర్తి పారాదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్ ఎం ఈ ఓ బాలరాజు, వార్డెన్ జయరాజ్, ఆర్ఐ శ్రీహరి పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువుల వినియోగమే దేశానికి శ్రీరామరక్ష



- స్వదేశీ వస్తువుల విక్రయంలో వ్యాపారస్తుల పాత్ర కీలకం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**మెదక్ సెప్టెంబర్ 12 (సిరిన్యూస్) :** స్వదేశీ వస్తువుల వినియోగం దేశానికి శ్రీరామరక్ష అని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.గురువారం మెదక్ పట్టణంలోని జీకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని, స్వదేశీ జాగరణ మంచ్ స్వదేశీవిదేశీ వస్తువుల జాబితాతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వదేశీ వస్తువులను ప్రతి కుటుంబంలోను, ప్రతి గ్రామం లోను,ప్రతి పట్టణంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలని, విదేశీ వస్తువులను విడనాడాలని సూచించారు.దీని ద్వారా భారత దేశ ఆర్థిక,సాంఘిక,సామాజిక మార్పు వస్తుందని ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానానికి భారతదేశం చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.స్వదేశీ వస్తువులను ప్రతి వ్యాపార సముదాయంలో వ్యాపారస్తులు స్వదేశీ వస్తువులనే అమ్మబడును అని బోర్డులను పెట్టాలన్నారు.దీని ద్వారా అంతరించి పోతున్న చేతి వృత్తులను కాపాడుకోవచ్చని, నూతన టెక్నాలజీని చేతివృత్తులలో వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.వాణిజ్య అవసరాల కోసం ప్రభుత్వం ముద్ర యోజన వంటి లోన్లను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని,అవసరమైతే తన వంతు సహకారం అందిస్తామన్నారు.యువతకు ప్రత్యక్ష ఉపాధి లభించడం వల్ల మారుమూల ప్రాంతాలు సైతం ఉన్నత స్థితిలోకి అభివృద్ధి చెందుతుందని,మహిళలకు 50 శాతం రుణాలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని,సబ్సిడీలను వినియోగించుకోవాలని సూచించారు. సందర్భంగా స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ నారాయణ గుప్తా మాట్లాడుతూ సమాజంలోని రైతులను వ్యాపారస్తులను,కార్మికులను ఒకచోట చేర్చి స్వదేశీ ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తామన్నారు,స్వదేశీని జీవన విధానంగా ఉండాలని, రాబోయే పండుగలలో స్వదేశీ వస్తువులను వాడి దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. దసరా,దీపావళి పండగలు ఎంతో మందికి ఉపాధినిస్తాయని,విదేశీ వస్తువుల వాడకం వల్ల విదేశాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కోకన్వీనర్ తమ్మిశెట్టి విజయ్ కుమార్, గోవిందరాజ్,మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేశ్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్, ఓబీసీ అధ్యక్షులు గడ్డం కాశీనాథ్,నాయిని ప్రసాద్, మెదక్ వ్యాపార సంఘ నాయకులు లక్ష్మీపతి, సుధాకర్ పిప్పిరి రవీందర్ స్వదేశీ జాగరణ మంచ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం

- మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్



**మెదక్ సెప్టెంబర్ 12 (సిరిన్యూస్) :** డిగ్రీ కళాశాలల్లో దోస్త్ 2025-28 ద్వారా కాలిగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.మెదక్ డిగ్రీ కళాశాలతో పాటు జిల్లాలోని నర్సాపూర్,రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రెండు దశల్లో స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మొదటి దశలో స్థానిక విద్యార్థులకు ఈనెల 15, 16వ తేదిలలో,సీట్లు మిగిలితే ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులకు ఈనెల 18, 19వతేదిలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇప్పటి వరకు ఏకళాశాలలో చేరని విద్యార్థులకు అవకాశం ఉంటుందన్నారు.స్పాట్ అడ్మిషన్లు దోస్త్ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుయన్నారు.స్పాట్ అడ్మిషన్ విద్యార్థులు రూ.425 కళాశాలలో చెల్లించి పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ కళాశాల ఫ్రెషర్స్ డే

- పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో నిర్వహించారు, ఈ కార్యక్రమనికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించి, వారికి పురస్కారాలు అందించారు, తాను మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ,కష్టపడి, ఇష్టపడి చదివి, మంచి ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అధ్యాపకులు విద్యార్థులను మంచి క్రమశిక్షణతో మెలగే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి చదవాలని, స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి కట్టించిన కళాశాల పేరును నిలబెట్టే విధంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,చేగుంట మాజీ ఎఎంసీ చైర్మన్ రజనక ప్రవీణ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ ఐతె రఘురాం,ఐతె పరంజ్యోతి, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ కర్ణి అనిత, కళాశాల సిబ్బంది, చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ చైతన్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# ఇసుక మేటలు వేసిన పొలాలు

- సందర్శించిన అధికారులు



**నార్సింగి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** జాబ్ కార్డు కలిగి ఉన్న రైతుల పొలాలలో ఇసుక మేటలు వేస్తే ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఎలాంటి ఆర్థిక భారం కలగకుండా తొలగిస్తామని ఎంపీడీఓ ఆనంద్ తెలిపారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు, మళ్ళీ మొదలయిన వర్షాల వల్ల వ్యవసాయ పొలాలలో ఇసుక మేటలు వేసిన పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, ఏపీఓ రాజేశ్వర్ తో పాటు ఎంపీడీఓ ఆనంద్ శేరిపల్లి వ్యవసాయ క్లస్టర్ గ్రామాలైన శేరిపల్లి, శంఖాపూర్, జప్తి శివనూరు గ్రామాలను సందర్శించారు. వ్యవసాయ శాఖ అధికారులు అందించిన వివరాల ప్రకారం 140 మంది రైతులకు చెందిన 67 ఎకరాలలో ఇసుక మేటలు వేసినట్లుగా తెలిసిందని అన్నారు. పొలాలలో ఇసుక మేటలు వేసిన రైతులు ఆందోళన చెందవద్దని, ఒకవేళ రైతులకు జాబ్ కార్డు ఉంటే ఉపాధి హామీ పథకం కింద ఎకరాకు 600 క్యూబిక్ మీటర్ల మేర కూలీ ఖర్చులను ప్రభుత్వమే భరించి, పది మీటర్ల అవతల తరలిస్తుందని అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మూడు గ్రామాల సందర్శన జరిగిందని, మిగతా గ్రామాలలో సోమవారం పర్యటించి, నష్టాల పై తుది జాబితా తయారు చేసి పై అధికారులకు పంపుతామని అన్నారు.

# చెరువుల పడి మహిళా మృతి



**చేగుంట సెప్టెంబర్ 12 (సిరిన్యూస్) :** చెరువులో పడి మహిళా మృతి జరిగిన సంఘటన చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోలంపల్లి గ్రామానికి చెందిన కొండి లక్ష్మీ (40) సాయంత్రం చెరువులో పడి మృతి చెందింది, విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, కొండి లక్ష్మి వారం క్రితం ఒక కేసు విషయంలో కేసు నమోదు అయింది, కేసు భయపడి మృతి చెందినట్లు గ్రామంలో ప్రచారం జరుగుతుంది,

# చెరువు తూముకు గండి

- మరమ్మతులతో గండి పూడ్చివేత



**నార్సింగి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** ఇటీవల అతి భారీగా కురిసిన వర్షాలకు మండలం లోని అన్ని చెరువులు నిండి అలుగులు పారాయి. భారీగా నీరు ప్రవహించడంతో జాతీయ రహదారి 44 పై వాహనాలు నిలిచిపోవడం, పంటలు నీట మునగడం, పంట పొలాలలో ఇసుక మేటలు వేయడం జరిగింది. కొద్ది కాలం కాస్త తెరిపి నిచ్చిన వర్షాల తో రైతులు, ప్రజలు కాస్త కుదుట పడినా వర్షాలు మళ్ళీ కురవడం మొదలు పెట్టడం తో మళ్ళీ ఏమి జరుగుతుందో అని ఆందోళన పడుతున్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రం లోని కాస్యంపల్లి చెరువు తూము కు గురువారం సాయంత్రం గండి పడింది. చెరువు తూము కు గండి పడి నీరు వృధాగా పోతున్న విషయాన్ని ఒక రైతు గమనించి సామాజిక మాధ్యమాలలో వేశాడు. విషయాన్ని తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ సాయి కిరణ్ శుక్రవారం సిబ్బంది తో పాటు చెరువు తూము వద్దకు చేరుకుని మరమ్మత్తులు జరిపి గండిని పూడ్చివేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్



**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని దరిపల్లి గ్రామ శివారులో మూడు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా శంకరంపేట పోలీస్ వారు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు దరిపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని తెలుసుకున్న పోలీస్ లు అక్కడికి చేరుకొని అక్రమ రవాణా చేస్తున్న టి.ఎస్ 354024, టి.ఎస్ 27ఎ 1178, టి.ఎస్ 35ఎ3726 నెంబర్ లు గల మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ నారాయణ గౌడ్ తెలిపారు.

# శాశ్వత ప్రణాళికలతో పనులు చేపట్టాలి



- ప్రజల అభివృద్ధి అవసరాలు తీర్చడమే లక్ష్యం
- తాత్కాలిక, శాశ్వత పనుల అంచనాలకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలి
- మెదక్ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి
- ఐలవ్ మెదక్ అనే విధంగా తీర్చిదిద్దాలి
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్, సెప్టెంబర్ 12 (సిరిన్యూస్)** : జిల్లాలో భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులు కాజ్వేలు,చెరువులు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు,శాశ్వతంగా చేపట్టే పనులపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్,ఇరిగేషన్ అధికారులతో ఇతర శాఖల అధికారులతో కలిసి శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సమీక్షించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజా పాలనలో నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి అవసరాలు యోగక్షేమాలు తీర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.ఎస్ డిఆర్ఎఫ్ నిధులు 10 కోట్లు ఉన్నాయని విపత్తులకు నిధులు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకృతి విపత్తుల నేపద్యంలో భారీ వర్షాలు వరదలతో జిల్లాలో పంచాయతీరాజ్ ఇరిగేషన్,ఆర్అండ్ బి శాఖలకు సంబంధించిన రోడ్లు,కల్వర్టులు, కాజువేలు,చెరువులకు పెద్ద ఎత్తున నష్టం వాటిలిందని చెప్పారు.ఎస్ డి ఆర్ ఎఫ్ నిధులతో తాత్కాలిక,శాశ్వత పనులు అంచనాలు సంబంధిత శాఖల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేసి ప్రజలకు రవాణా సౌకర్యానికి ఇబ్బంది లేకుండా చూడాలని, అధికారులను ఆదేశించారు. అనంతరం మెదక్ సుందరీకరణపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ డిఈ తో కలిసి చర్చించారు.మెదక్ పట్టణ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని,మెదక్ అన్ని జిల్లాల కంటే వినూత్నంగా ముందు వరుసలో ఉండాలని,ఐ లవ్ మెదక్ అనే నినాదంతో తీర్చిదిద్దాలన్నారు.ఎంట్రన్స్ రోడ్డు లైటింగ్ మూడు చౌరస్తాలు సుందరీకరణ చేసి బ్రాస్ మెటీరియల్ తో అంబేద్కర్ విగ్రహం తయారు చేయించాలని,మెదక్ చర్చిలో సెంట్రల్ లైటింగ్ ఇంటర్నల్ సిసి రోడ్స్ సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్,పంచాయతీరాజ్ ఈఈ నరసింహులు,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,ముఖ్య ప్రణాళికా అధికారి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బావిలో దూకి ఆత్మహత్య




**పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 12 (సిరి న్యూస్)** : పెద్ద శంకరంపేట మండల పరిధిలో గల ముసాపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ముసాపేటకు గ్రామానికి చెందిన బైకాని గంగమేశ్వర్ అనే యువకుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.. గంగమేశ్వర్‌కు దాదాపు 1½ సంవత్సరాల క్రితం టేక్మల్ మండలం హసన్మొహమ్మద్‌పల్లె గ్రామానికి చెందిన ఎక్కల మానసతో వివాహం జరిగింది. ఆ వివాహానంతరం గంగమేశ్వర్‌ను అత్తింటివారు దత్తత తీసుకున్నారు. అప్పటినుంచి, కుటుంబ విభేదాల కారణంగా మూడు నెలల క్రితం మానస ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో గంగమేశ్వర్‌పై ఆరోపణలు నమోదై, అతను జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నాడు, ఇటీవలే జైలు నుండి విడుదలయ్యాడు. గత 11వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు గంగమేశ్వర్ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. 12వ తేదీ ఉదయం గ్రామ శివార్లలో గోండ్ల రాములు బావి వద్ద అతని ఫోన్, బట్టలు కనిపించాయి. అనంతరం స్థానికులు గాలింపు జరిపి, ఉదయం 9:30 గంటలకు అతని మృతదేహాన్ని బయటకు తీశారు. జైలు కస్టడీ అనుభవం వల్ల వచ్చిన భయంతోనే కుమారుడు నిరాశకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ మరణంలో అనుమానాస్పద అంశం ఏదీ లేదని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇక్కడ టోకెన్లు అక్కడ యూరియా

- ప్రజాప్రభుత్వం పై మండిపడ్డ రైతులు



**వెల్దుర్తి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్)** : యూరియా కోసం రైతులు వెల్దుర్తి రైతు వేదిక వద్ద వేకువజామున నుంచీ అధిక సంఖ్యలో క్యూలైనలో టోకెన్ల కోసం వేచి ఉన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు వేదిక మరియు సొసైటీ ఎదుట రైతులు యూరియా కోసం బారులు తీరారు. మండల కేంద్రానికి యూరియా వచ్చింది అన్న విషయం తెలుసుకున్న రైతులు, అన్ని పనులు పక్కన పెట్టి రైతు వేదిక వద్దకు పరుగులు తీశారు. టోకెన్లు ఒక దగ్గర యూరియా ఇంకొక్క దగ్గర ఇచ్చేసరికి రైతులు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నాట్లు వేసినప్పటినుండి యూరియా కొరతతో చాలా ఇబ్బంది కి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం 450 యూరియా బస్తాలు వచ్చాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఆ మొత్తాన్ని రైతుల నుండి పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని, వారికి సరిపడా యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

# ప్రభుత్వ పాత పాఠశాలను పరిశీలించిన జెడ్పి సీఈవో



**చేగుంట,(సిరి న్యూస్)** : కేజీవీబీ మాసాయిపేటలో మంజూరైన పాఠశాలను మార్చడానికి చేగుంట మండలంలోని చందాయిపేట పాత పాఠశాల భవనాన్ని మెదక్ జిల్లా జడ్పీ సీఈవో ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో రూములు పరిశీలించమని ఎంపీడీఓ ని, అదేవిధంగా ఏఈ ని, ఆదేశించడం జరిగింది. బాత్రూం ఏర్పాటు చేస్తే అవి అందుబాటులోకి వస్తాయని వారన్నారు. చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి, మండల ఎంఈఓ నీరజ, ప్రధానోపాధ్యాయులు శ్రీకిషన్, ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ కృష్ణ,గ్రామస్తులు పబ్బ నాగేష్ గుప్తా,, అవుబోతు నాగరాజు, రాజయ్య పాల్గొన్నారు..

# ప్రాథమిక సహకార సంఘ నూతన అధ్యక్షుడిగా రఘు రాములు



**చేగుంట, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్)** : చేగుంట ప్రాథమిక సహకార సంఘ నూతన అధ్యక్షుడిగా ఆయిత రఘురాములు బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయనతోపాటు ఆయన కార్యవర్గాన్ని సొసైటీ సీఈఓ సందీప్, శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగా అయిత రఘురాములు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని 990 మంది సభ్యులు ఉండగా,రెండు కోట్ల 39 లక్షలు రుణాలు అందించడం జరిగిందని, నూతన సొసైటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని, రైతులకు ఎరువులు విత్తనాలు అందించేందుకు కూడా కృషి చేస్తానని ఆయన తెలిపారు, సొసైటీ ద్వారా 260 మందికి పంట రుణాలు, 13 మందికి ఎల్టి లోన్లు అందించామన్నారు, రుణాలను సకాలంలో చెల్లిస్తే,మూడు శాతం వడ్డీ తగ్గిస్తామని ఆయన సూచించారు, దీర్ఘకాలికరణాలతోపాటు కమర్షియల్ లోన్లు కూడా ఇస్తామని రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ శశికాంత్ రెడ్డి, ఫీల్ ఆఫీసర్ శ్రీమాన్, సొసైటీ సీఈఓ సందీప్, డైరెక్టర్లు సిద్ధిరాములు, కుమార్ రమేష్,రాములు, నరసమ్మబలరాం, సొసైటీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియాతో అత్యధిక లాభాలు



**వెల్దుర్తి సెప్టెంబర్ 12 (సిరి న్యూస్)** : వెల్దుర్తి గ్రామంలో నానో యూరియా పిచికారి గురించి క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ నానో యూరియా ఎకరానికి 500ఎంఎల్ అవసర పడు తుందని, సాధారణ యూరియా ద్వారా మొక్కకి నత్రజని 30శాతం మాత్రమే అందుతుందని, అదే నానో యూరియా ద్వారా నత్రజని మొక్కకి 80శాతం అందుతుందన్నారు. నానో యూరియా సాధారణ యూరియా కంటే తక్కువ ధర ఎక్కువ నత్రజని మొక్కకి అందిస్తుంది. దీని వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మాజిద్, వందన, సాయి కిరణ్,రైతులు తోట నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పుస్తకాలు సర్దుబాటు చేస్తా



- మెనూప్రకారం ఆహారం అందించాలి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి
- అల్లూరి సీతారామరాజు గురుకుల పాఠశాల సందర్శన

**నర్సాపూర్ సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణంలో ఉన్న అల్లూరి సీతారామరాజు గురుకుల పాఠశాలను శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి సందర్శించారు. గ్రంథాలయం లో ఉన్న పుస్తకాలను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను సర్దుబాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బోజనశాలను పరిశీలించి వంట గదిలో కూరగాయలు వంట సామాగ్రి పరిశీలించి ఆహార పట్టిక గురించి అడిగి తెలుసుకున్నారు సుహాసిని రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో మెస్ కాస్మోటిక్, చార్జీలు 40% పెంచడం సన్నాబియ్యం అందించడం ద్వారా పిల్లలు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హబీబ్ ఖాన్, బండారి గంగాధర్, రాధాకృష్ణ , యువ నాయకులు రవియాదవ్, సాయి చరణ్ గౌడ్, శివాజీ నాయక్, లొంక చందు గురుకుల పాఠశాల సిబ్బంది తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఏ దారికెళ్లాలి

- స్తంభించిన రాకపోకలు అయోమయంలో ప్రజలు



**మెదక్, సెప్టెంబర్12 (సిరిన్యూస్) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 6 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. గత నెలలో కురిసిన వర్షాలకు రెండు వంతెన లు కొట్టుకుపోయి రెండు దారులు బంధవగా, గురువారం కురిసిన వానతో మెదక్ మండలం కొంటూరు చెరువు అలుగుపారి నీటి ప్రవాహం రోడ్డుపై నుంచి ఉధృతిగా ప్రవహించడంతో మూడో దారిలో కూడా రాకపోకలు స్తంభించాయి. మెదక్ మండల పరిధి లోని 6 గ్రామాలైన మక్తాభూపతిపూర్, తిమ్మనగర్,గుట్టకిందపల్లి, శివాయపల్లి,మల్కాపూర్ తండా, మల్కాపూర్ గ్రామాల ప్రజలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.మెదక్ పట్టణానికి వచ్చే మూడు ప్రధాన రహదారులలో రెండు వంతెన లు కూలిపోగా మిలిగిన ఒకే ఒక దారిలో కొంటూర్ చెరువు అలుగు పారడంతో ఆయా గ్రామాల ప్రజలకు ఎటు పోలేని పరిస్థితి ఏర్పడింది.కూలిన రహదారి వంతెనల వద్ద త్వరగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణా సౌకర్యం కలిగించాలని ప్రజలు ప్రభుత్వాన్ని,అధికారులను కోరుతున్నారు.

## పక్కా భవనాలలోనే తరగతులు నిర్వహించాలి

- డీఈఓ వెంకటేశ్వర్లు



**పటాన్ చెరు సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా లోని అన్నీ విద్యా సంస్థలు పక్కా భవనాల లోనే తరగతులు నిర్వహించాలని జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ముత్తంగి ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులు బోధన చేసే విధానం స్వయంగా పరిశీలించారు. జిల్లా లో ఎక్కడైనా తరగతి గదులు బాగా లేకుంటే పిల్లలను అటు వైపు వెళ్లనివ్వకూడదని ఆదేశించారు. ఇక్కడ ఏ ఐ బోధన జరుగుతున్న తీరు చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.హెడ్ మాస్టర్ శారద, ఉపాధ్యాయురాలు జయ ప్రదలను ప్రత్యేకంగా అభినందించారు. తరగతి గది పరిశీలన కూడ చేశారు.

## స్కూల్ పరిధిలో నుండే ఎఫ్ఆర్ఎస్ నమోదు చేసుకోవాలి


- ఎంఈఓ నాగేశ్వర్ నాయక్
- రుద్రారం వీకర్స్ కాలనీ స్కూల్ తనిఖీ



**పటాన్ చెరు సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తప్పని సరిగా స్కూల్ ఆవరణ నుండే ఎఫ్ ఆర్ ఎస్ నమోదు చేసుకోవాలని పటాన్ చెరు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని రుద్రారం వీకర్స్ కాలనీ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు. తప్పని సరిగా మధ్యాహ్న భోజనం టీచర్లు కూడా రుచి చూసి తిన్నాకే పిల్లలకు పెట్టాలని చెప్పారు. అన్ని రకాల నివేదికలు షెడ్యూల్ ప్రకారం ఆన్ లైన్ లో నమోదు చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ రాములు, టీచర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలి

- కలెక్టరేట్లో ఏవో కి వినతిపత్రం అందజేత



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** యూరియా-కొరతకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని,రైతులకు కావలసిన యూరియా వెంటనే అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయ రాజు డిమాండ్ చేశారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన చేసి ఏవో కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన కోటా ప్రకారం యూరియా, ఎరువులను సరఫరా చేయలేదని విమర్శించారు. రసాయన ఎరువులపై సబ్సిడీని కేంద్రం క్రమంగా కోత పెడుతూ నానో యూరియాను బలవంతంగా మోపే ప్రయత్నం చేస్తోందన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన యూరియాకు కూడా సరైన ఇండెంట్ వేయక పోవడం వల్లే రాలేదన్నారు. రాష్ట్రానికి 12 లక్ష ల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటి వరకు 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని పత్రికల ద్వారా తెలుస్తున్నదని అన్నారు. రాష్ట్టంకు వచ్చిన యూరియాను కూడా ప్రణాళికా బద్దంగా -పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని కలుపు కుని కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు.గత నెల రోజులుగా రైతులు యూరియా సరఫరా కేంద్రాల వద్ద బారులు తీరి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్నండిందన్నారు. సకాలంలో ఎరువులు అందుబాటులో లేకపోతే పంటలు దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని, రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. కృత్రిమ కొరత సృష్టించి డీలర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని, వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాకు 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటి వరకు 14 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయినట్లుగా తెలుస్తున్నాడన్నారు తక్షణమే యూరియా కొరత ను తీర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంగం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, విట్టల్, నాయకులు విష్ణు, భూషణం, రమేష్ గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

- పరామర్శించిన ఎంపీ రఘునందన్ రావు



**జిన్నారం (సిరి న్యూస్) :** జిన్నారం మున్సిపాలిటీ జిన్నారం గ్రామానికి చెందిన దోమడుగు రమేష్ గత 30 సంవత్సరాల నుండి బిజెపి పార్టీలో కార్యకర్తగా పనిచేస్తూ గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని కార్యకర్తలతో కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంతో ఉండాలని కార్యకర్త కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు

# పాఠశాలల్లో పుస్తకాల కొరత




హత్నూర, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) : ప్రత్యేక శిక్షణతో సమర్థ విద్యార్థులు ఎదగాల్సిన ప్రభుత్వ రంగం అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పుస్తకాల కొరత తీవ్ర సమస్యగా మారింది.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ, 9వ తరగతి విద్యార్థులు ఆ పాఠశాల నిర్వహించిన పరీక్షలకు సిద్ధమవుతున్నప్పటికీ సరైన పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేక విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పుస్తకాలు పరిమితంగా అందుబాటులో ఉండటంతో, విద్యార్థులు ఒకరి దగ్గర ఒకరు పుస్తకాలు చూసుకొని చదువుకుంటున్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న 'ఆల్ ఇన్ వన్' ప్రైవేట్ స్టేషనరీ పుస్తకాలను కొనుగోలు చేసి స్వయంగా చదవడం ద్వారా సమస్యను తాత్కాలికంగా అధిగమించడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే, ఈ పరిస్థితి విద్యార్థులకి నాణ్యమైన విద్య అందజేయడంలో అడ్డంకిగా మారుతోంది. పరీక్షలు దగ్గరపోతున్న సందర్భంలో పరిస్థితి విషమం ప్రస్తుతం మొదటి విడత పరీక్షలు సమీపిస్తున్న సందర్భంలో విద్యార్థుల తలంపులకు తగిన విధంగా




పాఠ్యపుస్తకాలు అందని సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. ఒక్క పుస్తకం ఇద్దరు విద్యార్థులు పంచుకొని చదువుకోవడం, వారికోసం సమయ హానిని కలిగించడమే కాకుండా, విద్యలో నాణ్యతను కూడా ప్రభావితం చేస్తోంది.

**అవసర చర్యలు ఎక్కడ?**

ప్రభుత్వ సంబంధిత అధికారులు ఈ సమస్యను త్వరగా గుర్తించి స్పందించాల్సిన అవసరం ఉంది. విద్యార్థులు భవిష్యత్తులో సమగ్రంగా చదవడం, సమర్థ విద్యార్థత సాధించడం కోసం సరైన పుస్తకాల పరిమాణం వెంటనే అందజేయాల్సిన అవసరం నెలకొంది. గ్రామస్తులు, ఉపాధ్యాయులు ప్రజాస్వామ్య హక్కుల మేరకు అధికారులు ముందుకు రావాలని, విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని ఆహ్వానం చెబుతున్నారు.

**ముఖ్యంగా అభిప్రాయాలు:**

ఉపాధ్యాయులు “పుస్తకాల కొరత కారణంగా విద్యార్థులు మెరుగైన విద్యను పొందడం కష్టమవుతోంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి” అని అన్నా రు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, పిల్లలు చదివే పుస్తకాల సరఫరా త్వరగా కల్పించాలని కోరు తున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన పాఠ్యపుస్తకాలు అందించడమే మౌలిక హక్కు. ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే జోక్యం తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా ర్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. వైస్ ప్రిన్సిపల్ వివరిస్తూ ఈ సంవత్సరం కొత్తగా అడ్మిషన్ అయిన విద్యార్థులకు రాలేవు అని ఉన్న పుస్తకాలు సరి పడ లేవని రెండవ విడత వస్తాయి అని అన్నారు.

# 13న జాతీయ మెగాలోక్ అదాలత్




జహీరాబాద్, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) : ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ రూరల్ యస్.ఐ, యం. కాశీ నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా యస్ ఐ మాట్లాడుతూ ఈ నెల 13 న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని యస్ ఐ తెలియజేయడం జరిగింది.

# సేవపక్షం కార్యక్రమాలను నిర్వహించాలి

- ఎంపీ రఘునందన్ రావు



జిన్నారం (సిరి న్యూస్) : జిన్నారం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవ పక్షం కార్యక్రమాలను బూత్ స్థాయి లో నిర్వహించాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు శుక్రవారం జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న విమోచన దినం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం స్వచ్ఛభారత్ పేదవాళ్లకు దివ్యాంగులకు సేవ పక్షోత్సవాలు బిజెపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలన్నారు అనంతరం గడ్డపోతారం జిన్నారం మున్సిపాలిటీ పలు పార్టీల నుంచి బిజెపి పార్టీలో చేరిన కార్యకర్తలను కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపే దానికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి మండల అధ్యక్షులు జగన్ రెడ్డి ఐలేష్ రాజిరెడ్డి పూడూరు సుధాకర్ బుక్క బిక్షపతి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభం




సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) : దేశంలో కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత లోపించడంతో భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ మతోన్మాదులు రాజ్యమేలుతున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఏ. రెహమాన్ అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలా బుదేరా గ్రామంలో వారోత్సవ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం 4వేల మంది బలిదానాలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా మతోన్మాద బిజెపి ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసమే సిపిఐ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 500 సంస్థానాలను విలీనం చేయడంతో పాటు పదిలక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఎందుకు సంకోచిస్తుందో సమాధానం చెప్పాలని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో లేని బిజెపి ఆర్ఎస్ఎస్ సహకారంతో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా హైదరాబాదులో కార్యక్రమాన్ని నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. నిజం రాజులు ప్రతిదానికి పన్నులు వేస్తే నేడు ప్రభుత్వం ఒకే దేశం ఒకే ప్రజ ఒకే పన్ను పేరుతో జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. జీఎస్టీ స్లాబులను తగ్గించి ఏదో గొప్పగా జీఎస్టీ తగ్గించామని ఓట్ల కోసం ప్రచారం చేసుకుంటుందన్నారు. తెలంగాణలో రైతులు యూరియా కోసం అవసర పడుతున్నారని దీనికి కారణం బిజెపి ప్రభుత్వమే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి సరిపడా యూరియా ఎరువులు ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేసేందుకు కమ్యూనిస్టులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాడి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.సంజీవరెడ్డి, చింత గంగయ్య, వెంకట్, మల్లేశం, మహాత్మ, విజయ్, మానయ్యా, నగేష్ పాల్గొన్నారు.

# ఐఐటీహెచ్ ప్రయోగశాలను సందర్శించిన లైఫ్ సైన్స్ విద్యార్థులు



సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) : జూలాజీ విభాగం బి.ఎస్సి. లైఫ్ సైన్సెస్ విద్యార్థుల కోసం ఐఐటిహెచ్ కి ప్రయోగశాల సందర్శనను నిర్వహించింది. ఈ సందర్శనలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆధునిక పరికరాలను పరిశీలించే, సృజనాత్మక సాంకేతికతలను నేర్చుకునే, కొనసాగుతున్న పరిశోధనలను గమనించే అవకాశాన్ని పొందారు. జూలాజీ విభాగానికి చెందిన అధ్యాపకులు డా. వై. రమేష్ బాబు, డా. హెచ్. ఆర్. అనిత, డా.మిథున్ కుమార్ రాథోడ్, నాగరరాణి, ఈ విలువైన అవకాశాన్ని కల్పించినందుకు ఐఐటిహెచ్ బయోటెక్నాలజీ విభాగానికి మా ప్రిన్సిపాల్ డా.ఎం.ప్రభావీనాకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# సీతారాం ఏచూరి వర్ధంతి



సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) : భారత రాజ్యాంగాన్ని కాపాడుకు నేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు అన్నారు. శుక్రవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్ లో సీపీఐ (ఎం) మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మ తోన్మాద దాడులు-రాజ్యాంగ ం-సెక్యూ లరిజం ఆవశ్యకత అనే అంశంపై సెమినార్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మృతి భారతదేశ ప్రజలకు, సీపీఐ(ఎం) పార్టీకి తీరనిలోటన్నారు. తాను చదువుకుంటున్న రోజుల్లోనే దేశంలో కొందరి చేతుల్లోనే సంపద పోగవడం, ప్రజలు, శ్రామికవర్గం ఇబ్బందులు పడుతున్న విధానాలను చూసి అందరికి సమాన అవకాశాలు కావాలని పోరాటం చేశాడన్నారు. జేఎన్టీయూ (ఢిల్లీ) యూనివ ర్శిటీలో చదువుతూ ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడన్నారు. అటు తరువాత మతోన్మాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరిని ఏకతా టిపైకి తెచ్చిన ఘనత సీతారాం ఏచూరి దన్నారు. కానీ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వా మ్యానికి ప్రమాదం ఏర్పడిందని కాపాడుకు నేందుకు శ్రామికవర్గం ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. ప్రస్తుతం మెజార్టీ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా వ్యక్తి పాలన నడుస్తుందన్నారు. దేశాన్ని రాజ్యాంగాన్ని మార్చేందుకు జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, రాజ్యాంగ రక్షణకు అందరు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సెమినార్ లో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, ఎం. మానిక్యం, జిల్లా కమిటీ సభ్యులు యం యాదగిరి, రేవంత్, నాయకులు బాగారెడ్డి, రాజయ్య,అశోక్, భూషణం, మహేష్, రమేష్ గౌడ్,వివిధ ప్రజాసంఘాల నాయకులు, వివిధ కంపెనీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల డ్యాన్స్

- ఆందోల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల
- విద్యార్థినీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మంత్రి



ఆందోల్ సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) : ఆందోల్ నియోజకవర్గం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ అవార్డులు అందజేశారు. జిల్లా పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు డ్యాన్సులతో ఉపాధ్యాయులు, మంత్రి దామోదర రాజనర్సింహ తిలకించారు .డాన్స్ చేసిన విద్యార్థినిలకు మంత్రి దామోద రాజనర్సింహ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల దీక్షిత, గాయత్రి, ప్రశాంతి, మనస్విని, శ్రీ వాణి, తనుశ్రీ, ప్రణీత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# లీకైన పైప్‌లైన్

- వృధాగా పోతున్న మంచినీరు
- పట్టించుకోని పురపాలక సంఘం



గుమ్మడిదల రూరల్ సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) : ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుంది కానీ త్రాగునీటి వృధాను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని ఎల్లమ్మ గుడికి పోయే దారిలో గత కొన్ని రోజులుగా పైప్ లైన్ లీకేజీ అయ్యి మంచి నీరు వృధాగా పోతుంది. ఈ విషయం గ్రామస్తులు అధికారులకు తెలియజేసిన ఇంతవరకు ఎటువంటి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు పైప్ లైన్ లీకేజీని గుర్తించి తగు చర్యలు తీసుకొని మంచినీరు వృధా పోకుండా చూడాలని గ్రామస్తులు కోరారు

# భూములు కోల్పోతున్నరైతులకు న్యాయం చేయండి



- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) : త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్నరైతులకు న్యాయం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కోరారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ప్రావిణ్యకు కొండాపూర్ రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్, అలియాబాద్, మారేపల్లి, మాచేపల్లి, గంగారం శివన్న గూడెం, రాంపూర్ తండా గ్రామ పరిధిలో నీరు పెద రైతులు కోపోతున్న భూములపై జీవనం కొనసాగి స్తున్నారు...పట్టా భూములు ఆర్.ఆర్.ఆర్ రోడ్డు మరమ్మతులో కోల్పోకుండా నీరు పెద రైతులను కాపాడాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ లో పట్టా భూములు కోల్పోవడంతో మండలంలోని నీరు పెద రైతులు రోడ్డున పడతారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలెక్టర్ కు వివరించారు. రైతుల మంచి కోరే ప్రభుత్వం, రైతులను రోడ్డునా పడేసి ఆర్ ఆర్ ఆర్ ఏర్పాటు చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులను సంతృప్తి చేసే విధంగా ఆర్ ఆర్ ఆర్ విధానాలు ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఆర్ఆర్ఆర్ లో భూములు కోల్పోతే జీవింతచడం భారంగా ఉందని భూములు కోల్పోతున్న రైతుల గురించి ఆలోచించాలని కోరారు. కొండాపూర్ మండల పరిధిలో ఆర్ఆర్ఆర్ లో కోల్పోతున్న భూములను అలైన్మెంట్ చేంజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాణిక్ ప్రభూ, రుక్మోదిన్, గోవర్ధన్ రెడ్డి, వినోద్, రాజు, ఆంజనేయులు, ప్రేమ నందం, సత్య నందం ప్రకాష్, అంజి రెడ్డి, జయేందర్, నర్సింలు, మహేష్, పరమేశ్వర తదితరులు ఉన్నారు.



నీట మునిగిన పంటలకు

# నష్టపరిహారం చెల్లించాలి

- కలెక్టర్ ప్రవీణ్యకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ సెప్టెంబర్ 12 (సిరి న్యూస్): నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు సుమారు నియోజకవర్గంలో 5000 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని శుక్రవారం సంగారెడ్డిలో జిల్లా కలెక్టర్ ప్రావీ ణ్య కు వినతిపత్రం అందజేసిన నారాయ ణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం భూపాల్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా ఆ పరిసర ప్రాంతా ల రైతుల పొలాలు నీట మునగడంతో పంటంతా కుళ్లిపోయి చేతికి అందకుండా పోయిందని అప్పులు చేసి పంట సాగు చేసిన రైతులు పంట హేపుగా పెరిగి చేతికి వస్తుందన్న సమయంలో అకాల వర్షాలు కురిసి నీట మునగడంతో రైతులకు నష్టం వాటిల్లిందని వారికి వెంటనే ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ. 15,000 పంట నష్ట పరి యారాన్ని చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు వరి, పత్తి పెసరీ, మినుము, సోయా తదితర పంటలు సాగు చేసి ఈ వర్షానికి నీట మునిగి రైతులు అప్పుల పాలు అవుతున్నారని వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, నాయకులు నారాయణ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



- రాజ్యాంగ విలువల కోసం పోరాడిన యోధుడు సీతారాం ఏచూరి
- సీపీఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్

**సదాశివపేట. సెప్టెంబర్ 12 (సిరి న్యూస్):** కష్టజీవుల నేత కార్మిక వర్గ పక్షపాతి మాక్సిస్టు మహాయోధుడు రాజ్యాంగ విలువలకు కట్టుబడి నిరంతరం పోరాటాలు నిర్వహించిన సీతారాం ఏచూరి అని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి .ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సదాశివపేట ఆఫీస్ దగ్గర సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. సితార ఏచూరి ఫోటోకు ప్రవీణ్ పూలమాలవేసి నివాళుల ర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ప్రజాస్వామ్య విలువలకు రాజ్యాంగ విలువలకు నిరంతరం అహర్నిశలు కృషి చేసిన పోరాట యోధుడు సీతారాం ఏచూరి అని అన్నారు . దేశంలో ఉన్న లౌకిక, రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తెచ్చి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా అవిశ్రాంతర పోరాటాలు నిర్వహించిన మహా గొప్ప యోధుడు. దేశంలో సోషలిజం స్థాపన కోసం సమ సమాజం కోసం సీతారాం ఏచూరి యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి, భవిష్యత్తులో మంచి ప్రజల తరపున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి ఖయ్యూం, రవి, అంజయ్య, మల్లేశం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో అత్యాచార కేసులలో జిల్లా భరోసా కేంద్రం చేయూత

- బాధిత పిల్లలు, మహిళలకు వృత్తి విద్యా కోర్సులు ఉద్యోగ అవకాశాలు
- ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో బాధిత మహిళల నుండి ధరఖాస్తుల స్వీకరణ
- భరోసా కేంద్రం పనితీరును పరిశీలించిన (టిటా) ప్రతినిధులు




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్):** ఉమెన్ సేఫ్టీ వింగ్ అదనపు డిజిపి చారుసిన్హా ఆదేశానుసారం శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఉమెన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేక బృందం పోక్సో అత్యాచార కేసులలో భాదిత పిల్లలు, మహిళలకు వారి తల్లిదండ్రులకు చేయూతను అందించడానికి వారికి వృత్తి విద్యా కోర్సులు, అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఎస్పీ సర్దార్ సింగ్ మాట్లాడుతూ.. భాదితులు నుండి ధరఖాస్తులను స్వీకరించి, వారి విజ్ఞప్తి మేరకు స్కిల్ నైపుణ్యాభివృద్ధి ట్రైనింగ్ ఇప్పించడంతో పాటు విద్యా అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిటా) ప్రతినిధులకు భరోసా కేంద్రం పనితీరును, భాదిత మహిళలకు అందిస్తున్న మెడికల్, లీగల్ సేవలు, తక్షణ పరిహారం వంటి వివరాలను గురించి భరోసా ప్రోగ్రామ్ మేనేజర్ రేంజి జోసెఫ్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిటా) ప్రతినిధులు, ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఎస్పీ సర్దార్ సింగ్, ముత్యాలు ఇన్స్పెక్టర్, భరోసా ప్రోగ్రామ్ మేనేజర్ రేంజి జోసెఫ్, భరోసా కో-ఆర్డినేటర్ దేవలక్ష్మి సిబ్బంది భాదిత మహిళల కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

## సోషలిజంతోనే సమస్యలు పరిష్కారం

- మతోన్మాదం పై పోరాడాలి
- ప్రజాస్వామ్యానికి లౌకిక తత్వానికి ప్రమాదం
- ఏచూరి వర్ధంతి సభలో కే రాజయ్య

**పటాన్ చెరు, సెప్టెంబర్, 12 (సిరి న్యూస్) :** సోషలిజం తోనే సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య అన్నారు. పటాన్ చెరు పట్టణం లోని శ్రామిక భవన్ లో శుక్రవారం సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా కే రాజయ్య ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ ప్రమాదం మన అంచునే పొంచి ఉందని దేశ రాజ్యాంగాన్ని సవరించే ప్రమాదం లేకపోలేదని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తతో జాగ్రత్తగా ఉండాలని వాటిని రక్షించుకోవాలని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశానికి మూల స్తంభాలైన సోషలిజం, సెక్యురిజం ప్రజానీకాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. దేశ రాజ్యాంగాన్ని మార్చే కుటిల ప్రయత్నం జరుగుతుందని దేశ రాజ్యం గాని మనమంతా మనమంతా ఐక్యంగా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాండురంగా రెడ్డి, నాయకులు రామకృష్ణ, శ్రీనివాస్, సుధాకర్, శ్యాము, నరసింహులు, నారాయణ, బివిఆర్కే రాజు తదితరులు పాల్గొన్నారు.




## గ్రీన్ టెక్ ఇంజనీరింగ్ సిస్టమ్స్ కంపెనీలో ఏపీ సిట్ అధికారుల సోదాలు




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** సంగారెడ్డి, మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట లోని గ్రీన్ టెక్ ఇంజనీరింగ్ సిస్టమ్స్ కంపెనీలో ఏపీ సిట్ అధికారుల సోదాలు చేపట్టారు. లిక్కర్ స్కామ్ కేసు నేపథ్యంలో విచారణ కోసం ఇక్కడికి వచ్చిన సీట్ అధికారులు, గ్రీన్ టెక్ కంపెనీ యజమాని మాజీ సీఎం జగన్ పీఏ సునీల్ రెడ్డి బావమరిది సందీప్ రెడ్డిదిగా గుర్తింపు, 2 గంటల నుంచి కొనసాగుతున్న సోదాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మంత్రి అడుగుజాడల్లో చిట్టిబాబు



**ఆందోల్ సెప్టెంబర్ 12 (సిరిన్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం లక్ష్మీదేవి గార్డెన్ లో ఉత్తమ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆయన హాజరయ్యారు. చిట్టిబాబు మాట్లాడుతూ నేను రాజకీయ భవిష్యత్తు ఉంది అంటే నా గురువైన మంత్రి దామోదర్ రాజనర్సింహ పుణ్యమేనని ఆయన అన్నారు. నా గురువు మంత్రి అడుగుజాడలో ఎప్పుడు నేను నడుస్తానని ప్రజలకు సేవ ఎల్లవేళలా సేవ చేస్తానని చిట్టిబాబు అన్నారు.

## హరీష్ రావును కలిసిన మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్



**ఆందోల్ సెప్టెంబర్ 12 (సిరి న్యూస్):** ఆందోల్ నియోజకవర్గం మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్ మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి పేరుతో సిబిఐ ఎంక్వయిరీ కి ప్రభుత్వం ఆదేశించడానికి నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్ తో కలిసి హరీష్ రావుకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, రొయ్యల సత్యం, సుధాకర్ గౌడ్, పెంట గోపాల్, శేఖర్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో పూజలు



**సదాశివపేట. సెప్టెంబర్ 12 (సిరి న్యూస్) :** సదాశివపేటలోని బసవేశ్వర మందిరంలో శ్రావణ మాసంలో రోజు నందీశ్వరునికి ,అమ్మ వారి పూజలు, విగ్నేశ్వరునికి సమర్పించిన పూలు పత్రిని గత 40 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్న పరంపరను, 41 వ సంవత్సరం కూడా అధ్యక్షులు గందిగే రాజు నేతృత్వంలో పత్రి,పూలు పాతాళ గంగ లో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసిన అనంతరం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి కి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గందిగారాజు మాట్లాడుతూ శ్రావణ మాసంలో రోజు అభిషేకాలు, పూజలు నిర్వహించిన భక్తులందరికీ, సమాజ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.